# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శనివారం | 29 నవంబర్ 2025 | పేజీలు 8




సర్వే నెం.120లో 59 పట్టా పేరిట పిల్లర్లతో నిర్మాణం..

- కబ్జాలకు జీవో నెం.59 పట్టాలతో ముడేసి రెవెన్యూ విక్రమార్కుని కథలు..?
- పలుకుబడికి తగ్గట్టు ప్రాధాన్యత..! బౌరంపేట్ నాగరాజు నిర్మాణం వలెనే.. ఈ 120..
- 120లో ఒక పాత గదులకు ప్రహరీగోడ పేరిట అదనంగా ప్రభుత్వ భూమి కబ్జా..!
- అన్నీ ఉన్నవాటిని 28 రూమ్‌లు కూల్చారు ఏమి లేకపోయినా వదిలేస్తున్నారు..
- దుండిగల్ రెవెన్యూ అధికారులు మారినా.. యధావిధిగానే అక్రమ కట్టడాలు..
- సర్వే నెం.120లో పిల్లర్లతో నిర్మాణాలు.. గతంలో కూల్చేసినవే మళ్ళీ నిర్మాణం..!
- కలెక్టర్ సారూ..! దుండిగల్‌లో రెవెన్యూ భూ పరిరక్షణపై జర పట్టించుకోండి..



డి.పోచంపల్లి సర్వే నెం.120 చంద్రశేఖర్ రెడ్డి నగర్..

# సర్వే నెం.120 కబ్జాల్లో..! పాత 'కహానీలే' పునరావృతం..!

### అప్పట్లో వాళ్ళు..! ఇప్పుడు వీళ్ళు..! అధికారి ఎవరైనా "జీవో నెం.59" కీలకం..

నక్క వాతలు పెట్టుకున్నంత మాత్రాన పులి అవుతుందా..? నిజాయితీ అనే ముసుగు వేసుకున్నంత మాత్రాన, తప్పుడు అధికారుల చేతివాటం పోతోందా..? ఓ పాత తెలుగు సినిమా "డబ్బంటే చేదవరికి..?" టైటిల్ కొందరు అధికారులకు సూటవుతుంది.. నిజానికి ప్రభుత్వ భూముల ఆక్రమణల్లో అధిక శాతం రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే కనుమరుగు అవుతున్నాయి.. సిఫార్సులే కావచ్చు..! కాసుల కక్కుర్తే కావచ్చు..! ప్రజాప్రతినిధులు, చోటా మోటా నాయకులు పలుకుబడితో ఒత్తిడి కావచ్చు.. అధికారులు-ఉన్నతాధికారుల ఉదాసీనత తోడై (ఊరికెనే కాదులెండి- "షరతులు వర్తిస్తాయట")..! అందుకు కారణం ఏదైనా..! వీళ్ళపై ప్రత్యేక కథనాలు రాయాలంటే పత్రికల్లో పేజీలు చాలవు.. దినపత్రికలు కూడా ధారావాహిక భాగాలుగా తయారవుతాయి.. అయినప్పటికీ ప్రభుత్వ భూముల పరిరక్షణ పత్తాలేకుండా పోతోంది.. మరో దౌర్భాగ్యం ఏమిటంటే..! ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మరీ విపరీతంగా కబ్జాలు పెట్రేగి పోతున్నాయి.. ప్రభుత్వ భూమిగా నోటీసులు ఇచ్చిన తహశీల్దార్, అదే ప్రభుత్వ భూముల్లో "సీఎంవో" సిఫార్సుల పేరిట సీసీరోడ్లు.. జిల్లా కలెక్టర్ అండతో మరోచోట అదే తహశీల్దార్ కబ్జాదారులకు ప్రభుత్వ నిధులతో సీసీరోడ్లు వేసిస్తాయికి, అధికారులు దిగజారుతుండటం బాధాకరం..గత బీఆర్ఎస్ పాలకుల హయాంలో ఈ నియంతృత్వ విధానలతో మొదలైన పరిపాలనా, నేటికి గజ్జి, తామరలా పట్టుకుంది.. ఈ వ్యవహారంలో అవినీతి అధికారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది.. కొందరు అవినీతి అధికారులు జీర్ణించుకోలేక పోయినా ఇదే నిజం..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 28:

- ప్రభుత్వ భూమిలో కబ్జాలపై కొందరిపై కన్నెర్ర మరికొందరిపై ఉదాసీనత..
- ఏడేళ్ళుగా ఇంటి నెంబర్లతో నివసిస్తున్న వారి ఇండ్లను 28 గదులు కూల్చిన రెవెన్యూ..
- ఫేక్ పట్టాలు చూపించి.. పిల్లర్లతో అక్రమ నిర్మాణాలు నిర్మిస్తుంటే రెవెన్యూ మౌనం..?
- పాత తహశీల్దార్ ఆధ్వర్యంలో కబ్జాలు వాటి కొనసాగింపుకు..తాజా తహశీల్దార్‌కి రిక్వెస్ట్..?
- మండలాల్లో కబ్జాల నియంత్రణకు "జిపిఓ"(వీఆర్వో)ల నియామకం ఫెయిల్..!
- ఆక్రమణలు- అక్రమ కట్టడాల నియంత్రణలో అదే తీరులో రెవెన్యూ నిర్లక్ష్యం..
- జీవో నెం.59 పట్టాలకు మున్సిపల్ అనుమతులు ఇవ్వమని అన్నారా..?
- శుక్రవారం మధ్యాహ్నం వరకు ఒక్కోఫోటోకి పట్టాలతో వివరణ ఇస్తానన్న ఆర్ఐ..
- సాయంత్రానికి మాటమార్చి రిపోర్ట్ తహశీల్దార్‌కి ఇచ్చాను, అడగమని సలహా..

-2 లో



సర్వే నెం.120/6 అక్రమ నిర్మాణం..

## అవును అవి రెవెన్యూ కూల్చివేతలే..! అన్నీ పాక్షికమే..!

### ఫిర్యాదు చేసిన 18 రోజులకు..! పిల్లర్లు వదిలేసి..! బేస్మెంట్ కూల్చేసి..! మమః..

- ఈ మొక్కుబడి బలవంతపు కూల్చివేతల వెనుక సిఫార్సులు ఎవరివో..?
- ఈ ఫోటోషూట్ కూల్చివేతల చిత్రాలు చూస్తే..! మరీ విచిత్రంగా ఉన్నాయి..
- సర్వే నెంబర్ 156 లో అక్రమ నిర్మాణంలో బేస్మెంట్ మాత్రమే అక్రమమా..?
- పిల్లర్లు సక్రమమా..? ఈ చర్యలు ఎవరి మెప్పు పొందడానికి..?

- తహశీల్దార్ కార్యాలయం పక్కనే పట్టాభూమి పేరుతో, ఈ ప్రభుత్వ భూమిలో పాగా..
- దొమ్మర పోచంపల్లి ప్రభుత్వ భూమి సర్వే నెం.156-120లో రెవెన్యూ కూల్చివేతలు..
- సర్వే నెం.158, 159, అండ్ 161 పట్టాభూమి పేరుతో..156 ప్రభుత్వ భూమిలో పాగా..
- సర్వే నెంబర్ 120లో రెండు బేస్మెంట్లు, ఒక బాతురూమ్ కూల్చివేత..

-3 లో




## కేసీఆర్ దీక్ష ఓ నాటకం.. సోనియా వల్లే తెలంగాణ వచ్చింది



హైదరాబాద్ పెన్ పవర్: బీఆర్ఎస్ చేపట్టనున్న దీక్షా దివాస్?పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. శుక్రవారం (నవంబర్ 28) గాంధీ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్?ను వాడుకున్నారని.. ఇప్పుడు ఉనికి కోసం దీక్షా దివాస్ పేరుతో బీఆర్ఎస్ మళ్లీ సెంటిమెంట్ రాజేసే ప్రయత్నం చేస్తోందని ఫైర్ అయ్యారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ దీక్ష ఎలా చేశాడు.. అప్పుడు ఏం జరిగిందో అందరికి తెలుసన్నారు.

-4 లో

# సర్వే నెం.120 కబ్జాల్లో..! పాత 'కహానీలే' పునరావృతం..!




సర్వే నెం.120లో 59 పట్టా ఉందంటున్న ఆర్ఐ.. మున్సిపల్ పర్మిషన్ లేదు..



సర్వే నెం.120/22 పిల్లర్‌లతో పనులు.. షురూ..

**ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయంగా, "జిపివో" (విఆర్‌వో)ల నియామకం అంటూ దుండిగల్ తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి చెబుతున్నప్పటికీ..! ఆచరణలో విరుద్ధంగా ఉంది. ఉదాహరణకు దుండిగల్ గండిమైసమ్మ మండలం డి.పోచంపల్లి సర్వే నెం.120 ప్రభుత్వ భూమి కబ్జాల విషయంలో, రెవెన్యూ అధికారుల సమాధానం పలు అనుమానాలకు తావిస్తోంది.. అదే సమయంలో అధికారపార్టీకి చెందిన ఓ యువ నాయకుని సిఫార్సులు, డి.పోచంపల్లి సర్వే నెం.120 ప్రభుత్వ భూమి కబ్జాలలో ఉన్నట్టు సమాచారం.. స్థానికులు మాత్రం ఏ ఆధారాలు లేకుండానే అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్టు ఆరోపిస్తున్నారు..**



సర్వే నెం.120 లో

**అటు బౌరంపేట్ లోనూ ఆర్ఐ రవికుమార్ గతనెల అక్టోబర్ 11న కూల్చేసిన 5 అక్రమ నిర్మాణాల్లో, "నాగరాజు" అనే కబ్జాదారుడికి ఆర్ఐ ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం గమనార్హం.. ఆర్ఐ బహిరంగ సహకారాన్ని సాక్ష్యాధారాలు, వార్తా కథనంతో తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం.. కూల్చేసిన ఐదు అక్రమ నిర్మాణాల్లో ఒకటైన "నాగరాజు" అక్రమ నిర్మాణం ఏవిధంగా సక్రమం అవుతుందో దుండిగల్ తహశీల్దార్ చెప్పాలి.. హాస్యాస్పద విషయం ఏమిటంటే, కూల్చివేతలకు వస్తున్నాం..అడ్డుకోవడానికి సిద్దంగా ఉండండి.. అన్నట్టు కబ్జాదారుల ఆడియో మెస్సేజ్ వాట్సప్ గ్రూపుల్లో చక్కర్లు.. ఇంత బహిరంగంగా సహకరించే క్రమంలో ఉన్నతాధికారులకు తెలియకుండా, ఆర్ఐ స్థాయిలో సాధ్యమేనా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.**

**- మొదటి పేజి తరువాయి**

మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలంలో ప్రభుత్వ భూముల కబ్జా వ్యవహారాల్లో అధికారుల తీరు చిత్ర విచిత్రంగా ఉంది.. అక్రమ నిర్మాణాలపై చర్యల వ్యవహారంలో "పలుకుబడికి తగ్గట్టుగా" రెవెన్యూ సిబ్బంది సహకరిస్తున్నారు.. ఓవైపు ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసమే అన్నట్టు, తాజాగా మేడ్చల్ జిల్లాలో నూతన తహశీల్దార్‌లు బాధ్యతలు స్వీకరించినట్టు చెబుతున్నప్పటికీ..! కొందరు తహశీల్దార్‌లు ఆదిశగా అడుగులు వేయడం లేదని స్పష్టమవుతుంది.. మరోవైపు కబ్జాలు అనేవి నిరంతర ప్రక్రియలో భాగమైనట్టు, కబ్జాదారులు వ్యవహరించడం..! ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా.! ప్రయోజనం శూన్యం.. కొత్త అధికారులు విధుల్లో ఉన్నప్పటికీ..! పాత కహానీలే పునరావృతం అవుతున్నాయి.. ఒక పట్టాను చూపించి పదిచోట్ల అక్రమ నిర్మాణాలు చేపట్టడం దొమ్మర పోచంపల్లి గ్రామ సర్వే నెం.120లో కొత్తేమి కాదు..! ఈ విషయంపై సంబంధిత అధికారులతో ప్రస్తావించినా, చర్యలు తీసుకోకుండా వీలైనంత వరకు సమర్థించేందుకే ప్రాధాన్యత ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది.. అధికారులు ఎవరైనా అధికారులే కదాని నిరూపిస్తున్నారు.. హాస్యాస్పద విషయం ఏమిటంటే..! దుండిగల్ గండిమైసమ్మ మండలం నూతన తహశీల్దార్ బాధ్యతలు చేపట్టిన వెంటనే..! ఎమ్మార్వో రాజేశ్వర్ రెడ్డి ఆదేశాలతో, ఆర్ఐ రజినికాంత్ తోపాటు, కబ్జాల నియంత్రణ కోసమే నూతనంగా నియమించిన "జిపివో"(విఆర్‌వో) లు సర్వే నెం. 120/28 ప్రభుత్వ భూమిలో ఏడేళ్ళుగా నివసిస్తున్న వారి 28 ఇళ్ళను సైతం కూల్చేశారు.. ఈ విషయంలో స్థానికంగా విమర్శలు వచ్చాయి.. అయినప్పటికీ రెవెన్యూ అధికారులను అభినందించాలి.. ఎందుకంటే, గతంలో కొందరు అవినీతి అధికారుల సహకారంతో నిర్మించినవి కూల్చేయడం అంటే సాహసోపేత చర్యలుగా చెప్పవచ్చు.. కానీ అదే 120 ప్రభుత్వ భూమిలో మరోచోట, పిల్లర్‌లతో అక్రమ శాశ్వత నిర్మాణాలు..! పాత గదులకు ప్రహరీగోడ నిర్మాణం పేరిట రూ.లక్షలు విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాపై ఆర్ఐకి ఫిర్యాదు చేసినా, చర్యలు తీసుకోకపోవడం అనుమానాలను రేకెత్తిస్తుంది.. "అధికారులు మారినా– అక్రమ కట్టడాలు మాత్రం కామన్" అనే నానుడికి స్పష్టతను ఇస్తున్నారు..

## 59 పట్టా సర్టిఫికేట్‌లు ఉన్నాయి:ఆర్ఐ రజినికాంత్..

దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెం.120 ప్రభుత్వ భూమిలో కబ్జాలు, గత పదిహేను నుంచి ఇరవై రోజులుగా విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి.. తహశీల్దార్ బాధ్యతలు చేపట్టిన వెంటనే, 28 నిర్మాణాలు కూల్చేసిన రెవెన్యూ అధికారులు. ఇప్పుడు ఫిర్యాదులు వచ్చినా చర్యలు సన్నగిల్లాయి.. ఆర్ఐ, తహశీల్దార్‌తో ఈ విషయాన్ని ప్రస్తావించగా..! ఆర్ఐ రజినికాంత్ స్పందించారు.. కొన్ని కూల్చేశామని, కొన్నింటికి జీవో నెం.59 పట్టాలు ఉన్నాయని, సంబంధిత నిర్మాణంతో పాటు 59 పట్టా సర్టిఫికేట్ పంపిస్తానని పెన్ పవర్ ప్రతినిధితో శుక్రవారం మధ్యాహ్నం తెలిపిన ఆర్ఐ..! సాయంత్రానికి ఇవ్వక పోవడంతో, మళ్ళీ అడగగా, నివేదిక తహశీల్దార్‌కి అందజేశామని, కావాలంటే ఎమ్మార్వోను అడగమని ఆర్ఐ సమాధానం పలు అనుమానాలను రేకెత్తిస్తుంది.. అయితే సర్వే నెం.120 ప్రభుత్వ భూమిలో ఈ 59 జీవో పట్టాలతో, గతంలోనూ అక్రమ కట్టాడాలకు రెవెన్యూ అధికారులు సమాధానం ఇచ్చారు.. ఇప్పుడు మళ్ళీ అదే సమాధానం పునరావృతం అవుతుంది.. సర్వే నెం.120 ప్రభుత్వ భూమిలో 59 జీవో పట్టాల గని ఏదైనా ఉందాని, స్థానికులు ఎద్దేవా చేస్తున్నారు.. అదేవిధంగా 59 పట్టాలు ఉంటే మున్సిపల్ పర్మిషన్‌లకు అర్హత ఉంటుంది కదా.. కనీసం మున్సిపల్ పర్మిషన్‌లు అయినా ఉండాలి కదా..! తహశీల్దార్ కార్యాలయం పక్కనే ఉన్మ ప్రభుత్వ భూమిలో..! ఓ ప్రభుత్వ అధికారి, మున్సిపల్ పర్మిషన్‌తో అక్రమ నిర్మాణం చేపడుతున్నారని, తహశీల్దార్, ఆర్ఐకి నవంబర్ 10న ఆధారాలు ఇచ్చినప్పటికీ నేటికి 18 రోజులు గడిచినా..! మున్సిపల్ పర్మిషన్ రద్దు చేయడానికి లేఖ పంపించలేదు కానీ, మొక్కుబడి చర్యలతో మమాః అనిపించారు.. శభాష్ దుండిగల్ రెవెన్యూ..



సర్వే నెం.120/21లో కొద్దిరోజుల క్రితమే కూల్చేసినా.. మళ్ళీ నిర్మాణం.. ఇంతలోనే సక్రమం..



120/20లో దర్జాగా ప్రహరీగోడతో ఆక్రమణ.. ఒకసారి కూల్చిందే..



సర్వే నెం.120/6/7 ప్రభుత్వ భూమిలోనే..

పిల్లర్‌లు వదిలేసి.. బేస్మెంట్ మాత్రమే రెవెన్యూ పాక్షిక చర్యలు..



సర్వే నెం.156లో రెవెన్యూ ఫోటోషూట్ చర్యల చిత్రం..

# అవును అవి రెవెన్యూ కూల్చివేతలే..!

# అన్నీ పాక్షికమే..!

## ఫిర్యాదు చేసిన 18 రోజులకు..! పిల్లర్‌లు వదిలేసి..! బేస్మెంట్ కూల్చేసి..! మమః..

- ఈ మొక్కుబడి బలవంతపు కూల్చివేతల వెనుక సిఫార్సులు ఎవరివో..?
- ఈ ఫోటోషూట్ కూల్చివేతల చిత్రాలు చూస్తే..! మరీ విచిత్రంగా ఉన్నాయి..
- సర్వే నెంబర్ 156 లో అక్రమ నిర్మాణంలో బేస్మెంట్ మాత్రమే అక్రమమా..?
- పిల్లర్‌లు సక్రమమా..? ఈ చర్యలు ఎవరి మెప్పు పొందడానికి..?

### సర్వే నెం.120లో నివేదిక కోసమే చర్యలా..?

దొమ్మర పోచంపల్లి సర్వే నెం.120 ప్రభుత్వ భూమిలోనూ, రెవెన్యూ అధికారుల చర్యలు ఉదాసీనతను సూచిస్తున్నాయి.. కేవలం ఫిర్యాదుల పోరు పడలేకనే అన్నట్టు, ఎట్టకేలకు అక్కడ కూడా హాస్యాస్పద చర్యలే చేపట్టారు.. అసలైన అక్రమ నిర్మాణాలకు, జీవో నెం.59 పట్టాలు తగిలించి వదిలేశారు.. కానీ ఓ మూడు అక్రమ కట్టడాలుగా పేర్కొంటూ.. ఓ చోట రూమును వదిలేసి బాతురూమ్ మాత్రమే కూల్చారు.. మరోచోట బేస్మెంట్, ఇంకోచోట ఫోటోషూట్‌తో చిత్రాన్ని చూపించారు.. అక్కడ జేసిబి మాత్రమే ఉంది.. ఇదిలా ఉంటే, 59 జీవో పట్టా ఉన్నవాళ్ళు మున్సిపల్ పర్మిషన్ ఎందుకు తీసుకోకూడదు..? ఇప్పటికే సర్వే నెం. 120 ప్రభుత్వ భూమిలో జీవో నెం. 59 పట్టాల పేరుతో అక్రమ నిర్మాణాలు లెక్కలేనన్ని ఉన్నాయని అంచనా.. ఇప్పుడు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులు కూడా అదే 59 పట్టాలు ప్రస్తావిస్తున్నారు.. జీవో నెం.59 పట్టాలు

- తహాశీల్దార్ కార్యాలయం పక్కనే పట్టాభూమి పేరుతో, ఈ ప్రభుత్వ భూమిలో పాగా..
- దొమ్మర పోచంపల్లి ప్రభుత్వ భూమి సర్వే నెం.156-120లో రెవెన్యూ కూల్చివేతలు..
- సర్వే నెం.158, 159, అండ్ 161 పట్టాభూమి పేరుతో..156 ప్రభుత్వ భూమిలో పాగా..
- సర్వే నెంబర్ 120లో రెండు బేస్మెంట్‌లు, ఒక బాతురూమ్ కూల్చివేత..



ఇవికూడా 120 ప్రభుత్వ భూమిలో రెవెన్యూ చర్యలేనట..

సర్వే నెం.120లో అవతల రూము వదిలేసి, బాతురూమ్ కూల్చేసిన రెవెన్యూ..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 28:** దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు శుక్రవారం కూల్చివేతలు చేపట్టారు..! తహాశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే, ముఖ్యంగా రెండు సర్వే నెంబర్‌లు 156, 120 ప్రభుత్వ భూమిలో ఈ భూ కబ్జాలు, అధికారుల దృష్టికి రాకపోవడం బాధాకరం.. అందులోనూ, అక్రమ నిర్మాణాల నియంత్రణ కోసం ప్రత్యేకంగా నియమించిన "జిపివో"లు విధుల్లో ఉండగానే ఈ భూ కబ్జాలు మరింత విచ్చలవిడిగా వెలుస్తున్నాయని, ఆరోపణలు లేకపోలేదు.. డి.పోచంపల్లి సర్వే నెం.158, 159, అండ్ 161 పట్టాభూమి పేరుతో..! సర్వే నెం.156 ప్రభుత్వ భూమిలో ఏకంగా పిల్లర్‌లతో అక్రమ నిర్మాణం చేపడుతున్నారు.. ఈ విషయాన్ని నవంబర్ 10న దుండిగల్ తహాశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఐ రజినికాంత్ దృష్టికి తీసుకెళ్ళగా..! పనులు నిలిపివేశారు. కానీ..! చర్యలు విస్మరించారు.. సుమారు మూడు వారాల తర్వాత శుక్రవారం (నిన్న) మొక్కుబడిగా పాక్షిక చర్యలు చేపట్టడం స్థానికంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి.. సంబంధిత అక్రమ నిర్మాణం గత ఎమ్మార్వో ఉన్నప్పుడే పనులు ప్రారంభించినట్టు సమాచారం.. సంబంధిత నిర్మాణం ఓ అటవీశాఖ అధికారికి చెందినదిగా ఆరోపిస్తున్నారు.. అందుకే చర్యలు తీసుకోవడంలో రెవెన్యూ అధికారులు కొంత జాప్యం వహించినట్టు వినికిడి.. అయినప్పటికీ అక్రమ నిర్మాణ దారులు ప్రభుత్వ అధికారి అయినందున..! ఉడత భక్తిగా రెవెన్యూ అధికారులు తమవంతు సాయంగా, మొక్కుబడిగా పాక్షిక చర్యలు చేపట్టారు.. ఈ హాస్యాస్పద చర్యల ఫోటోలు ఒకసారి గమనిస్తే ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది.. పిల్లర్‌లు వదిలేసి, కొద్దిగా బేస్మెంట్ కూల్చేశారు.. ఎందుకంటే బేస్మెంట్ వెంటనే నిర్మించు కోవచ్చుకదాని..! రెవెన్యూ అధికారుల కూల్చివేతల ఐడియా అదుర్స్ కదా..! పిల్లి కళ్ళు మూసుకుని పాలు త్రాగిన నానుడికి అద్దం పడుతుంది.. కానీ అధికారులకు తెలియాల్సిన విషయం ఏమిటంటే..! ఇక్కడ కళ్ళు మూసుకున్నది పిల్లి.. చూసేవారు కాదు..!



సర్వే నెం.120 ప్రభుత్వ భూమిలో బేస్మెంట్ కూల్చివేత..

# మెడికల్ కళాశాల విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి పై క్విజ్ కాంపిటీషన్

**హైదరాబాద్ పెన్ పవర్:**
డిసెంబర్ ఒకటవ తేదీన జరిగే ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి పై క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, జిల్లా ఎయిడ్స్ వ్యాధి నివారణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్చన విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి, లక్షణాలు అది వ్యాపించే విధానం మరియు పరీక్షించే విధానాల గురించి, చికిత్సల రకాల పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పెంచుకొని ప్రజలలో విస్తృతమైన అవగాహన కల్పించాలని, సురక్షిత లైంగిక విధానాలు, సురక్షితమైన రక్తం ఎక్కించుకోవలెనని ,ఎవరికైనా లక్షణాలు కనిపించినట్లయితే




హాస్పిటల్కు పంపించి చికిత్స తీసుకునే విధంగా తోడ్పాటు నందించాలని సూచించారు. ఆ తర్వాత అసిస్టెంట్ ప్రొఫెసర్లైన డాక్టర్ నీతూ, డాక్టర్ సుమలత, డాక్టర్ పవన్, డాక్టర్ ప్రవీణ్ విద్యార్థులను 10 గ్రూపులుగా విభజించి క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఇందులో విజేతలైన వారికి డిసెంబర్ ఒకటి నాడు జరిగే వరల్డ్ ఎయిడ్స్ డే కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, మరియు తృతీయ బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఎయిడ్స్ మరియు లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, జి జి హెచ్ ఇంచార్జ్ సూపర్నెంట్ డాక్టర్ ఎంజీ కృష్ణమూర్తి, వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్, తదితరులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# లోకమాత చల్లని చూపు ప్రజలపై ఉండాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**
ముల్లోకాలను ఏలే దయగల తల్లీ చల్లని చూపు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ఆ తల్లీ దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పురానిపేటలోని లోకమాత పోచమ్మ ఆలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆలయాన్ని సందర్శించి, అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలకగా, వేదపండితులు వేద మంత్రోచ్చరణలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మంత్రివర్యులకు ఆశీర్వచనం అందజేశారు. ఆలయం సందర్శనకు వచ్చిన మంత్రి తో పాటు, ఇతర అతిథులను ఆలయం కమిటీ పక్షాన శాలువాలతో సత్కరించారు. పూజల అనంతరం మంత్రి మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే తల్లీ లోకమాత పోచమ్మ తల్లీ అని, ఆ తల్లిని దర్శించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. గతంలో తాను డిసిసి అధ్యక్షునిగా ఎన్నిక అయ్యాక ఒకసారి, ధర్మపురి లక్ష్మి నర్సింహా స్వామి



ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఒకసారి, విప్ హోదాతో పాటు ప్రస్తుతం మంత్రి హోదాలో సైతం అమ్మవారి దర్శనం చేసుకున్నట్లు లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు, కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం పై అమ్మవారి చల్లని చూపు ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రిగా తనకు ఆశీర్వాదం అందించి, ప్రభుత్వం అమలు చెయ్యాల్సిన హామీల అమలుకు శక్తిని ఇవ్వాలని కోరారు. ఏ హోదాలో ఉన్న తనకు వీలైనప్పుడల్లా అమ్మవారిని దర్శించుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు గాజేంగి నందయ్య- పొలాస మాజీ సర్పంచ్ గాజేంగి భారతి, టిపిసిసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్,మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ ఆడువాలా జ్యోతి లక్ష్మణ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కండ్లపల్లి దుర్గయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రాజేశ్, మాజీ కౌన్సిలర్ లు గాజుల లత మునిందర్, గుగ్గిళ్ల హరీశ్, ప్రముఖ సామజిక సేవకులు గోపాల చారి, ఆర్ టి ఏ సభ్యులు కమటాల శ్రీనివాస్, ఆలయ కమిటీ బాధ్యులు గాజుల రాజేందర్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

# కేసీఆర్ దీక్ష ఓ నాటకం.. సోనియా వల్లే తెలంగాణ వచ్చింది

- మొదటి పేజి తరువాయి
కేసీఆర్ దీక్ష ఓ నాటకమని.. కేవలం 3 రోజులకే దీక్ష విరమించి పలాయనం చిత్తగించారని ఎద్దేవా చేశారు. దీక్ష మధ్యలోనే విరమిస్తే విద్యార్థి సంఘాలు వ్యతిరేకించాయని అన్నారు. కేవలం కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణ రాలేదని.. కాంగ్రెస్, సోనియా గాంధీ వల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కల సాకారమైందని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన దీక్షకు.. కేసీఆర్ చేసినా దీక్షకు అసలు పొంతనే లేదన్నారు. ఉద్యమంలో ఎవరి బిడ్డలు చనిపోయారో అందరికీ తెలుసని.. మరీ కేసీఆర్ కుటుంబంలో, బంధువుల్లో ఎవరైనా చనిపోయారా అని ప్రశ్నించారు. ఆనాడు కిరోసిన్ పోసుకున్న కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకు అగ్గిపెట్టే ఎందుకు దొరకలేదో అని ఎద్దేవా చేశారు. ఉద్యమంలో పాల్గొన్న పేదలు, విద్యార్థులు, ఎస్సీలు, ఎస్టీలు ఆత్మార్పాణం చేసుకున్నారని.. వాళ్ల త్యాగాల వల్లే తెలంగాణ వచ్చిందని స్పష్టం చేశారు. పేదల త్యాగాల వల్ల వచ్చిన తెలంగాణను పదేళ్లు కేసీఆర్ కుటుంబం దోచుకుందని ఆరోపించారు. సోనియా గాంధీ దయ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని.. తెలంగాణ రాకుంటే కేసీఆర్ సీఎం అయ్యేవారు కాదని అన్నారు.

# వృద్ధుల కోసం జెరియాట్రిక్ వైద్య సేవలు



**హైదరాబాద్ పెన్ పవర్:**వయో వృద్ధులు (సీనియర్ సిటిజెన్లు ) ప్రత్యేక జెరియాట్రిక్ వైద్య సేవలు, కన్సల్టేషన్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ బి. నరేష్ కోరారు. శుక్రవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వయో వృద్ధుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జెరియాట్రిక్ ఉచిత వైద్య సేవల విభాగాన్ని జిల్లా సంక్షేమాదికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ విభాగం లో జెరియాట్రిక్ వైద్యులచే ఉచిత వైద్య పరీక్షలు పూర్తి ఆరోగ్య పరిశీలన, కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు వినతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధుల కోసం జెరియాట్రిక్ వార్డులు జిల్లా ప్రభుత్వ అస్పత్రుల్లో ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

సీనియర్ సిటిజెన్లకు దయాబెటిస్, రక్తపోటు, గుండె, మూత్రపిండాలు, శ్వాసకోశ సమస్యలు, పక్షవాతం, మరియు మధుమేహం వంటి వృద్ధాప్య సంబంధిత వ్యాధులకు ఉచిత చికిత్స పొందవచ్చని, అలాగే, ఫిజియోథెరపీ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమం లో డి ప్యూటీ డి. ఎం. హెచ్. వో. శ్రీనివాస్,జనరల్ ఆస్పత్రి ఆర్. ఎం. వో. విజయ్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, ఎం.డి. యాకూబ్,వెలముల ప్రకాష్ రావు, ఎఫ్. ఆర్. వో. కొండయ్య,కరుణ, రాధ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై స్పందించని అధికారులపై చర్యలు తప్పవు:

హైదరాబాద్ పెన్ పవర్: ప్రజల సమస్యలపై స్పందించని అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని దోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు బేతంచెర్ల పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు ప్రజల నుండి వినతులు స్వీకరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బేతంచర్ల మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ వినతులను ఎమ్మెల్యేకు అందజేశారు. త్రాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి సమస్యలపై ప్రజలు ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వినతులు ఇచ్చి పరిష్కారం కానీ సమస్యలపై ఆయన అధికారులను చరవాణి ద్వారా ఆరా తీశారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారం చేసే దిశగా అధికారులు ఉండాలని ప్రజల సమస్యలు పట్టించుకోని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బేతంచర్ల మండలం తాసిల్దార్ నాగమణి, ఎంపీడీవో ఫజల్ రహిమాన్, నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్, వ్యవసాయ అధికారి, బేతంచర్ల మండల టిడిపి నాయకులు బుగ్గన ప్రసన్న లక్ష్మి, ఎల్లా నాగయ్య, టి.డి.పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్షా సమావేశం



హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్:రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ లో బాగంగా గ్లోబల్ సమ్మిట్ లో బీసీ సంక్షేమ శాఖ లో తీసుకోవాల్సిన అంశాలపై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.బీసీ సంక్షేమ శాఖ లో భవిష్యత్ ప్రగతి కి విద్య మార్గమని దానికి ప్రథమ ప్రాధాన్యత కల్పించేలా చర్యలు.
తెలంగాణ జనాభాలో వెనుకబడిన తరగతులు 56% శాతం ఉన్న వ్యవసాయం, చేతివృత్తులు, నైపుణ్యాలు మరియు సాంప్రదాయ వృత్తులకు వెన్నెముకగా నిలుస్తున్నారు. వారి సామాజిక ఆర్థిక పురోగతి రాష్ట్ర వృద్ధికి కీలకమైనది.
విజన్ 2047 లో బీసీలు విద్యాపరంగా బలంగా ఆర్థికంగా స్వతంత్రంగా సామాజికంగా సాధికారత సాధించి, ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధి మరియు రాష్ట్ర వృద్ధికి చోదకంగా ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వాన్ని ఎదుర్కునేలా చర్యలు తీసుకోవాల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
విద్య మరియు మానవ మూలధనం నిరంతరాయంగా నాణ్యమైన అభ్యాసం ద్వారా విద్యా ప్రమాణాలను బలోపేతం చేయడం మరియు మెరుగుపరచడం మరియు రెసిడెన్షియల్ సంస్థలు మరియు హాస్టళ్లను అత్యుత్తమ కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి.
ఉన్నత పాఠశాల నుండే ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత మరియు వ్యవస్థాపకతను పరిచయం చేయాలి.
గ్లోబల్ సమ్మిట్ లో చర్చించి రైజింగ్ తెలంగాణ విజన్ 2047 లో పలు కీలక అంశాలు చేర్చనున్నారు.సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, గురుకుల సెక్రటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ అలోక్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శిశు మరణాల రేటు ను సింగిల్ డిజిట్ లోపు తీసుకురావాలి






హైదరాబాద్ పెన్ పవర్:
మన రాష్ట్రంలో శిశు మరణాల రేటు ను సింగిల్ డిజిట్ లోపు తీసుకొరావడానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ సూచించారు.
గత నాలుగు రోజులుగా ఆరోగ్య కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు స్థానిక గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో మాతా శిశు సంరక్షణ, నవజాత శిశువుల సంరక్షణపై సంకల్ప్ శిక్షణ తరగతులు శుక్రవారం ముగిసింది.ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా వైద్య అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జైపాల్ రెడ్డి, గైనకాలజిస్ట్ హెచ్ ఓ డి డాక్టర్ అరుణ కుమారి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయి కిరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొని శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో శిశు మరణాల రేటు ను సింగిల్ డిజిట్ లోపు తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మాతృ సంరక్షణ చర్యల్లో భాగంగా స్త్రీలకు కౌమార దశ నుండి వారి యొక్క ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తద్వారా వారి వైవాహిక జీవితం అలాగే గర్భధారణ సమయంలో, ప్రసూతి సమయంలో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రజలలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు విస్తృతమైన అవగాహన ద్వారా వారి యొక్క ఆరోగ్యం పట్ల తీసుకునే ఆహారపు అలవాట్ల పట్ల మెలకువలు నేర్పించాలని సూచించారు. గర్భధారణ జరిగిన 12 వారాలలోపు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసి దనుర్వాతాన్ని రాకుండా నెల విరామంతో టెటనస్ డిప్తీరియా వన్ అండ్ టూ డోసులు ఇప్పించాలని తెలిపారు. రక్తహీనతను నివారించడానికి ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను ఇప్పించాలని, ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని,క్రమం తప్పకుండా వైద్యాధికారులచే నిశితంగా పరీక్షింప చేయాలని సూచించారు. బర్త్ ప్లా న్ ముందుగా ప్రిపేర్ చేసుకున్నట్లుగా అన్ని సదుపాయాలు ఉన్న మాతా శిశు సంరక్షణ లాంటి కేంద్రాల్లోనే డెలివరీ అయ్యేవిధంగా తోడ్పాటు అందించాలని తెలిపారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి శిక్షణ అందించారు. డెలివరీ అయిన తర్వాత నవజాత శిశువుల సంరక్షణ గురించి , తల్లి బిడ్డకు పాలు పట్టే విధానాల గురించి, కంగారు పిల్లలను సంరక్షించే విధానం గురించి (తల్లి శరీరానికి బిడ్డ శరీరం అతుక్కొని ఉండే విధంగా) విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్ ,మాతా శిశు సంరక్షణ అధికారి మరియు డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జైపాల్ రెడ్డి , డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ స్వరూప గైనకాలజిస్ట్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయి కిరణ్, ఎన్ హెచ్ ఎం డిపిఓ రవీందర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చందమామ ఎలా పుట్టాడు? తాజా అధ్యయనం ఏం చెప్పింది?



హైదరాబాద్ పెన్ పవర్:చందమామ పుట్టుక ఎలా సాగింది? అన్న ప్రశ్నకు సమాధానం కొత్తగా వెతకాల్సిన అవసరం లేదు. ఇప్పటికే దీనికి సంబంధించి బోలెడంత సమాచారం అందుబాటులో ఉంది. అయితే.. అంతకు మించిన విషయాల్ని గుర్తించేందుకు.. అందుబాటులో ఉన్న అత్యాధునిక సాంకేతికతతో ఇప్పటివరకు గుర్తించని కొత్త అంశాల్ని గుర్తించే ప్రయత్నం చేశారు శాస్త్రవేత్తలు. దీని కోసం సాగిన అధ్యయనంలో కొత్త అంశాల్ని గుర్తించారు.
చంద్రుడి పుట్టుక.. దానికి దారి తీసిన పరిస్థితుల మీద అవగాహన ఉన్నప్పటికి.. అయితే ఇదంత పరిమాణంలో ఉండేది? దాని మూలాలు ఏంటి? దాని కూర్పు ఎలా సాగిందన్న ప్రశ్నలకు సమాధానాలు దొరకాల్సి ఉంది. ఇలాంటి సందేహాల్ని తీర్చుకునేందుకు జర్మనీలోని మాక్స్ ప్లాంట్ ఇన్ స్టిట్యూట్ ఫర్ సోలార్ రీసెర్చ్.. షికాగో వర్సిటీ భారీ ప్రయోగాన్ని నిర్వహించాయి.చంద్రుడి పుట్టుకపై ఇప్పటికే ఉన్న అవహగాన ఏమిటన్న విషయాన్ని ప్రస్తావించటం ద్వారా.. తాజా అధ్యయనం గుర్తించిన కొత్త అంశాలేమిటి? అన్నది ఇట్టే అర్థమవుతుంది. 450 కోట్ల ఏళ్ల క్రితం మన సౌరకుటుంబంలో అటూఇటుగా అంగారకుని సైజులో థియా అనే భారీ గ్రహం ఉండేది. దాని సైజును లెక్కలోకి తీసుకుంటే భూమికి అక్కలాంటిదిగా చెప్పొచ్చు. అది కాస్తా అప్పటి భూమితో ఢీ కొట్టి ముక్కలు ముక్కలైంది. వాటిల్లో చిన్నా చితకా ముక్కలన్నీ నామరూపాల్లేకుండా పోతే.. మిగిలిన అతి పెద్ద భాగమే మన చందమామగా మారిందన్నది ఇప్పటివరకు ఉన్న వాదన. ఇక్కడో ఆసక్తికర అంశాన్ని చెప్పాలి. చంద్రుడికి జన్మనిచ్చే క్రమంలో దాని తల్లి ఏకంగా ప్రాణత్యాగం చేసిందని చెప్పొచ్చు. థియా ఢీ కొన్న ఫలితంగా భూ అక్షం కూడా భారీ మార్పులకు లోనై.. ఇప్పుడున్న క్రమంలోకి మారింది. దీంతో జీవకోటికి అనువుగా వాతావరణం మారేందుకు వీలు కలిగినట్లుగా చెప్పాలి. అలా థియా తాను కనుమరుగైపోతే.. ఇటు భూమికి ఎనలేని సాయం చేయటమేకాదు.. చంద్రుడికి ఉనికిని ఇచ్చింది. ఇదంతా పాత ముచ్చటే. మరి.. తాజా అధ్యయనం ఏం చెప్పింది. ఇంతకీ ఇప్పుడు చేపట్టిన పరిశోధన ఎలా సాగింది? అన్న విషయంలోకి వెళితే.. ఇనుము.. రాళ్లు తదితరాలతో పాటు అపోలో అంతరిక్ష యాత్రంలో భాగంగా చంద్రునిపై నుంచి.. పలు సమీప ఉల్కల నుంచి వ్యోమగాములు తెచ్చిన ఆరు నమూనాల ఐసోటోపులను పరీక్షించారు. అంతేకాదు.. భూమి.. చంద్రుడు.. ఉల్కల తాలూకు ఐసోటోపుల పరస్పర నిష్పత్తిని రివర్స్ ఇంజనీరింగ్ గా పేర్కొనే ప్రక్రియ ద్వారా పోల్చారు. దీని ద్వారా కొత్త అంశాల్ని గుర్తించారు. అవేమంటే..
థియా మన సౌరకుటుంబం లోపలి భాగంలో ఏర్పడింది.అందులోనూ భూమి కంటే సూర్యునికి దగ్గరగా ఉండేది సౌర మండలంలో భూ గ్రహం ఉన్న అకర్బన మండల పరిధిలోనే థియా కూడా ఉండేది. భూమి కంటే సూర్యునికి థియా దగ్గరగా ఉండేది. (అంటే ఇది మరింత వేడిగా.. వాయుమయంగా ఉండేదన్న మాట)
భూమితో పోలిస్తే చంద్రుడు చాలా పొడిగా ఉండేందుకు ఇదో ముఖ్య కారణమన్న విషయాన్ని తాజా అధ్యయనం గుర్తించింది.

# విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జ్ఞానాన్ని సంపాదించాలి



**గిత్యాల, పెన్ పవర్:**
:విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జ్ఞానాన్ని సంపాదించాలని అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, బి. రాజ గౌడ్ అన్నారు.
శుక్రవారం జగిత్యాల పురాతన హైస్కూల్ లో 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2025-2026, ఇన్స్పైర్ మనాక్ అవార్డ్స్ 2024 -25 కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా విద్యాధికారి కె. రాము ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం విశిష్ట అతిథిగా రాష్ట్ర ఎస్సీఈఆర్టీ
(సీక్రెట్) డైరెక్టర్ జి .రమేష్ హాజరై విద్యార్థుల నూతన ఆవిష్కరణలతో ఉన్న తరగతి గదులను సందర్శించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మాట్లాడుతూ 53 వ బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2025 -26 కు సంబంధించి జిల్లా స్థాయిలో 350 ప్రదర్శనలు మరియు 13వ ఇన్స్పైర్ మనాక్ అవార్డుకి సంబంధించి 118 ప్రదర్శనలు వచ్చినట్లు తెలిపారు. బాల శాస్త్రవేత్తల ఆలోచనలకు ఒక రూపం రూపొందించి విద్యార్థులంతా ప్రదర్శనలు తీసుకొని రావటం జరిగిందని, వికసిత భారత్ ప్రధాన అంశముగా సుమారుగా 400 వినూత్న ఆలోచనలు విద్యార్థులచే రూపొందించడం జరిగిందని తెలిపారు.ఆనంతరం అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూ ఆది మానవుని కాలము నుండి నేటితరం వరకు ఎన్నో కొత్త కొత్త ఆవిష్కరణలు కనుగొనబడ్డాయి, వాళ్ళ ద్వారా మనం కొత్త కొత్త పరికరాలు వాడడానికి కారణం శాస్త్రవేత్తల ఆవిష్కరణలే అని అవి మానవాళికి నిరంతరం ఎంతో ఉపయోగమని పరిశోధనల ద్వారానే కాలానుగుణంగా ప్రతి బాల శాస్త్రవేత్తలు తయారు చేయాలని తెలిపారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని మీరు కొత్త కొత్త ఆవిష్కరణలు చేసి మన దేశాన్ని కూడా మంచి పేరు సమాజానికి కూడా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్ని రంగాల్లో మన దేశం ముందు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని విద్యార్థులు గైడ్ టీచర్లు కొత్త ఆలోచనలకు సంబంధించిన ప్రయోగాలను తీసుకొని రావటం జరిగింది.ఆనంతరం
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం మనదేశంలో శాస్త్రవేత్తగా ఆవిష్కరణలు చేయనట్లయితే డిఫెన్స్ లో మనం ఇతర దేశం మీద ఆధారపడ వలసి వచ్చేది అని అదే స్థాయిలో మీరు ఆలోచించి వినూత్న ప్రదర్శనలకు బాటలు వేసుకొవాలని ఆకాంక్షించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఇప్పుడున్న టెక్నాలజీ ద్వారా విద్యార్థులు తప్పుదోవ పట్టి ప్రమాదం బారిన పడకుండా సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జ్ఞానాన్ని సంపాదించాలని సూచించారు. అలాగే మంచి మానవ సంబంధాలు కూడా పెంపొందించుకోవాలని హితబోధ చేసినారు. సమాజంలో మీకు గుర్తింపు ఉన్నప్పుడే మీ తల్లిదండ్రులకు గౌరవం దక్కుతుంది అని ఉపాధ్యాయులు
విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను బయటకు తీసి ఇటువంటి వేదికల ద్వారా అవి ప్రదర్శించేలా చేయాలని అవేంతగానో మానవాళికి ఉపయోగపడతాయని, అమెరికాలోమన భారతీయులు గొప్ప గొప్ప స్థానాల్లో ఉన్నారని, అలాంటి ప్రతిభ ఉన్న వారిని ఉపాధ్యాయులు ముందుకు తీసుకెళ్తే మనం కూడా చరిత్రలో నిలిచిపోతామని ఉపాధ్యాయులకు తెలిపినారు. ఇందులో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వరమే పరిష్కరిస్తాను

**హైదరాబాద్ పెన్ పవర్:**సత్తెనపల్లి కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక( ప్రజా దర్బార్) కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు వినతి పత్రాలు అందించారు. ఎమ్మెల్యే కన్నా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రజలకు ఎమ్మెల్యే కన్నా హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ప్రజలు నా దృష్టికి కొన్ని సమస్యలు గృహ, పెన్షన్, వైద్యం, పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశాను అని అన్నారు. అందరి సమస్యలు పరిష్కరిస్తామని, ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హామీ ఇచ్చారు.

## కెసిఆర్ చారిత్రాత్మక దీక్ష కు 16 ఏళ్ళు.!



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన దీక్షకు పదహారేళ్లు . ఈ నేపద్యంలో శనివారం నాడు సిద్దిపేట లో ఘనంగా దీక్షా దివస్ వేడుకలు నిర్వహించనున్నారు. సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా నుండి పొన్నాల జిల్లా పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ వుంటుంది. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు,దుబ్బాక ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ లు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొంటారు.
హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర ను మలుపు తిప్పిన రోజు కెసిఆర్ దీక్ష ఆ స్ఫూర్తి తో 16 ఏళ్ళు దీక్షా దివస్ జరుపుతున్నాం స్వరాష్ట్ర కలను నిర్దేశించిన రోజు గా నవంబర్ 29 దీక్షా దివస్ గా చేసుకోబోతున్నామని అన్నారు.

# ఆధార్‌కార్డుతో బర్త్ సర్టిఫికేట్స్ జారీని రద్దు చేసిన మహారాష్ట్ర, యూపీ సర్కార్లు

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర సర్కార్లు కీలక నిర్ణయం తీసుకున్నాయి. బర్త్ సర్టిఫికేట్ జారీ కోసం ఆధార్ కార్డులను ప్రూఫ్‌గా ఆమోదించబోమని ఆ రాష్ట్రాలు పేర్కొన్నాయి. ఆధార్ కార్డుకు బర్త్ సర్టిఫికేట్‌ను జోడించడం లేదని, దాన్ని జన్మ ధ్రువీకరణ పత్రంగా భావించడం లేదని యూపీ ప్లానింగ్ శాఖ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఆధార్ కార్డును జనన ధ్రువీకరణ పత్రంగా లేదా, డేట్ ఆఫ్ బర్త్‌కు ప్రూఫ్‌గా ఆమోదించడం లేదని ప్లానింగ్ శాఖ స్పెషల్ సెక్రటరీ అమిత్ సింగ్ బన్సాల్ తెలిపారు.మహారాష్ట్ర సర్కారు కూడా ఇలాంటి ఆదేశాలే జారీ చేసింది. బర్త్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు ఆధార్ కార్డును ఓ డాక్యుమెంట్‌గా ఆమోదించబోమని ప్రభుత్వం చెప్పింది. జనన, మరణ రిజిస్ట్రేషన్ సవరణ చట్టం 2023 తర్వాత ఆధార్ కార్డు ఆధారంగా నమోదు అయిన బర్త్ సర్టిఫికేట్లను రద్దు చేయనున్నట్లు మహారాష్ట్ర సర్కారు వెల్లడించింది. అక్రమంగా జరుగుతున్న నకిలీ జనన, మరణ ధ్రువపత్రాల జారీని అడ్డుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.ఆధార్ కార్డులతో అనుమానాస్పద రీతిలో జారీ చేసిన అన్ని సర్టిఫికేట్లను రద్దు చేస్తున్నట్లు మహారాష్ట్ర రెవన్యూ మంత్రి చంద్రశేఖర్ బావన్‌కులే తెలిపారు. ఇప్పటి వరకు నకిలీ జనన పత్రాలు జారీ చేసిన ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో కారును ఢీకొట్టిన బస్సు.. కారు దగ్ధం

**హైదరాబాద్ పెన్ పవర్:**
రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లిలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బీభత్సం సృష్టించింది. కారును బస్సు ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా కారులో నుంచి మంటలు చెలరేగాయి. వాహనదారులు డ్రైవర్ ను సురక్షితంగా కాపాడారు. క్షణాల్లో కారు పూర్తిగా దగ్ధమైంది. మితిమీరిన వేగంతో దూసుకొచ్చి కారును బస్సు ఢీకొట్టింది. బస్సుకు మంటలు అంటుకోకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. వికారాబాద్ నుండి శంకర్ పల్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశారు. శంకర్ పల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగడంతో క్రేన్ సహాయంతో వాహనాలను పక్కకు తొలగించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే:

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి పట్టణంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాగృతి శ్రేణులతో కలిసి రైల్ రోకో నిర్వహించారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 17 శాతం రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించడం దారుణం అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీలు కుట్రలు చేస్తున్నాయని అన్నారు.

## మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నెట్‌వర్క్‌లపై చర్యలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**హైదరాబాద్ పెన్ పవర్:**
వెనెజువెలా కు చెందిన మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నెట్‌వర్క్‌లపై చర్యలు తీసుకోవడానికి అమెరికా సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అతిత్వరలో వెనెజువెలా భూభాగంలో ఆపరేషన్లు చేపడతామని హెచ్చరించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడానికి సముద్రం మీదుగా ఎన్ని చర్యలు తీసుకున్నా ఫలితం లేకుండా పోతోందని, వాటిని ఆపడానికి భూభాగంపై నుంచే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికైనా తమ దేశంలోకి మాదక ద్రవ్యాలు సరఫరా చేయడాన్ని ఆపాలని వెనెజువెలాకు మరోసారి హెచ్చరిక చేశారు. అమెరికా ఇప్పటికే కరేబియన్ సముద్రంలో భారీగా బలగాలు, యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, అత్యాధునిక ఫైటర్‌జెట్‌లను మోహరించింది. అమెరికా దళాలు జరిపిన దాడుల్లో 80 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. తాజాగా ట్రంప్ చేసిన ప్రకటనతో ఏ క్షణమైనా అగ్రరాజ్యం వెనెజువెలా భూభాగంపై దాడిచేసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వెనెజువెలాలో అమెరికా దళాలు చొరబడవచ్చని ప్రచారం జరుగుతోందని, వెనెజువెలా ముఠాల నుంచి మాదక ద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ మొదటి నుంచి చెబుతున్నారు. తాజాగా ఆ ముఠాలను అంతం చేసేందుకు సైనికదళాలను రంగంలోకి దింపారు. ఈ ముఠాలతో వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు కూడా సంబంధాలున్నాయని ట్రంప్ కార్యవర్గం ఇప్పటికే తీవ్ర ఆరోపణలు చేసింది. మదురో సర్కారు ఇక రోజులు లెక్కపెట్టుకోవాలని ట్రంప్ ఇటీవల స్వయంగా సోషల్ మీడియాలో హెచ్చరించారు. మదురో ఎన్నికను అమెరికా గుర్తించడం లేదని శ్వేతసౌధం ప్రెస్ సెక్రెటరీ వెల్లడించారు. దాంతో అక్కడ ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం కూడా ట్రంప్ కార్యవర్గానికి ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు వెనెజువెలాలోని చమురు రిజర్వులను స్వాధీనం చేసుకోవడానికే అమెరికా ఈ చర్యలు చేపడుతోందని వార్తలు ప్రచారమవుతున్నాయి.

## ఏసీబీకి పట్టుబడ్డ తహసీల్దార్

**మహబూబాబాద్ నవంబర్ 28పెన్ పవర్:** : భూ భారతి రికార్డుల్లో పేరును నమోదు చేయడానికి లంచం తీసుకుంటూ తహసీల్దార్ ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే..మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామ శివారులోని పడమటి తండా గ్రామపంచాయతీకి చెందిన భూక్యా బాలు అనే రైతు తన తండ్రి మరణించారు. భూక్యా స్వామి మృతి చెందడంతో తండ్రిపేరు మీద ఉన్న భూమిని తన పేరు మీద భూ భారతి రికార్డుల్లో నమోదు చేయించుకోవడానికి తహసీల్దార్ వీరగంటి మహేందర్‌ను కలిశాడు. రూ.25వేల లంచంను డిమాండ్ చేశారు. దీంతో చేసేది లేక బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు శుక్రవారం 15 వేల రూపాయలు ఇస్తూ శుక్రవారం ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# లంచం ఇవ్వలేదని ఇల్లు కూల్చివేసాడు

**హైదరాబాద్ పెన్ పవర్:** లంచం ఇవ్వలేదని తాను కట్టుకున్న ఇంటిని లేని సమయంలో కూల్చివేశారంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి భూదేవి హిల్స్ లో నిన్న కుత్బుల్లాపూర్ ఆర్ఐ అక్రమంగా తాము కట్టుకొని ఉంటున్న ఇంటిని జెసిబి తో కూల్చివేశాడంటూ బాధితుడు ఓదెలు ఆందోళన వ్యక్తం చేసాడు. 2018లో 21 లక్షల రూపాయలతో స్థానికంగా అనధికార లేఅవుట్ చేసి విక్రయిస్తున్న బాలకృష్ణ అనే వ్యక్తి వద్ద తాను కొనుగోలు చేసినట్లు తెలిపారు. గత ఎనిమిది నెలల నుండి ఈ ప్రాంతంలో రెండు గదులు నిర్మించుకొని ఈ మధ్యనే గృహప్రవేశం చేసి ఉంటుండగా గురువారం తమ బయటకు వెళ్లిన సమయంలో అక్రమంగా కూల్చివేశారు అంటూ మధ్యవర్తి ద్వారా ఆర్ఐ గతంలో 2 లక్షల రూపాయలు అడిగాడు అంటూ ఆరోపించాడు. మాకు ప్లాట్ అమ్మిన బాలకృష్ణను సంప్రదిస్తే ఇది ప్రభుత్వ భూమి కాదు మీరు ఆర్ ఐ పై కేసు పెట్టాలంటూ సలహా ఇచ్చాడు. కానీ మేము ఎవరిని సంప్రదించాలో అర్థం కాని పరిస్థితిలో మీడియాను వేడుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

# పంచాయతీ ఎన్నికలు-2025 ప్రక్రియలో భాగంగా



**హైదరాబాద్ పెన్ పవర్:** ములుగు మండలం వంటిమామిడి శివారులోని రాజీవ్ రహదారిపై ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టి శిబిరాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. ఇప్పటివరకు 96 వాహనాల తనిఖీ చేసినట్లు సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం 24/7 ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలని మొత్తం ప్రక్రియ వీడియో లో తియ్యాలని ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని శిబిర అధికారులను ఆదేశించారు. శిబిరం వలన ట్రాఫిక్ జామ్ వలన ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.
ములుగు మండలం చిన్న తిమ్మాపూర్ గ్రామపంచాయతిలో నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిన్న తిమ్మాపూర్ క్లస్టర్ లో తునికిబొల్లారం, చిన్న తిమ్మాపూర్, జప్తి సింగయపల్లి గ్రామాల నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఏం పి డి ఓ కలెక్టర్ కి తెలిపారు.
హెల్ప్ డెస్క్ ను పరిశీలిస్తూ అభ్యర్థులకు ఆయా ఫామ్ లలో వివరాలు రాయడానికి ప్రతీదీ క్లుప్తంగా తెలపాలి. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నామిని అభ్యర్థి వివరాలు క్లుప్తంగా తనికి చేశాకే నామినేషన్ పత్రాలను స్వీకరించాలని స్టేజ్ 1, 2 అర్ఓ లకు తెలిపారు. నిన్నటి రోజు నామినేషన్ వివరాలు పరిశీలించారు. ప్రతి రోజు టి పోల్ లో వివరాలు అప్డేట్ చెయ్యాలి. క్లస్టర్ చుట్టూ 100మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ నామిని అభ్యర్థితో ఇద్దరినీ మాత్రమే లోపలికి పంపాలని, పగడ్బందిగా బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## సర్పంచ్ పదవి కొనుగోలుపై ఈసీ ఆగ్రహం




**హైదరాబాద్ పెన్ పవర్::** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల వేళ ఏకగ్రీవాల కోసం గ్రామాల్లో వేలంపాటలు నిర్వహిస్తుండటంపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎస్ఈసీ, తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సర్పంచ్ పదవిని అంగట్లో సరుకుగా మార్చి, డబ్బులు కుమ్మరించి కొనుగోలు చేయడం సరికాదని ఎస్ఈసీ స్పష్టం చేసింది.
ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం:
ఇప్పటికే కొన్ని గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమైనట్లు ప్రకటించడంపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ అభ్యంతరం తెలిపింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు ద్వారా ఎన్నుకోవాల్సిన పదవిని వేలంపాటల ద్వారా కొనుగోలు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్య పద్ధతికి పూర్తిగా విరుద్ధమని హితవు పలికింది.
ఎస్ఈసీ హెచ్చరిక:
ఇలాంటి అప్రజాస్వామిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఈసీ తీవ్రంగా హెచ్చరించింది. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలని కమిషన్ ఉద్ఘాటించింది.

## తోపుడుబండ్ల వ్యాపారస్తులు ట్రాఫిక్ నిబంధనలు



**హైదరాబాద్ పెన్ పవర్:** సిపి ఆదేశానుసారం సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని సుభాష్ రోడ్ ఏరియా నందు తోపుడుబండ్ల యజమానులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా వ్యాపారం చేసుకునడానికి అనువైన ప్రదేశాలు చూపించడం జరిగినది. ఇట్టి వ్యాపారులు చూపించిన ప్రదేశాలలో ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా మాత్రమే వ్యాపారం చేసుకొనగలరు. అలా కాకుండా ఇతర ప్రాంతాలలో వారు వ్యాపారం చేయుచు, ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించిన యెడల అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలియజేయడం జరిగింది.

# టైప్ 2 డయాబెటిస్ వచ్చే ముందు మన శరీరంలో కనిపించే లక్షణాలు

## పాటించాల్సిన జాగ్రత్తలు

**హైదరాబాద్ పెన్ పవర్:**
ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అధిక శాతం మంది గుండె జబ్బుల బారిన పడుతున్న విషయం తెలిసిందే. కోవిడ్ అనంతరం హార్ట్ ఎటాక్‌ల బారిన పడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని సర్వేలు చెబుతున్నాయి. అయితే ఇలా ఎందుకు జరుగుతోంది అన్న విషయంపై ఇప్పటికీ చాలా వరకు స్పష్టత లేదు, కానీ గుండె జబ్బుల మరణాలు అందరినీ కలవర పెడుతున్నాయి. చాలా మందికి గుండె జబ్బులు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే గుండె జబ్బులతోపాటు ప్రస్తుతం చాలా మందికి టైప్ 2 డయాబెటిస్ కూడా వస్తోంది. ఏటా ప్రపంచ వ్యాప్తంగా టైప్ 2 డయాబెటిస్ బాధితుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. భారత్‌లో ఈ సంఖ్య మరీ అధికంగా ఉందని గణాంకాలు చెబుతున్నాయి. అందుకనే భారత్‌ను ప్రస్తుతం డయాబెటిస్‌కు ప్రపంచ రాజధానిగా చెబుతున్నారు. అయితే టైప్ 2 డయాబెటిస్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి.

**డయాబెటిస్ వచ్చేందుకు కారణాలు..**
టైప్ 2 డయాబెటిస్ ప్రస్తుతం చాలా మందికి వస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అస్తవ్యవస్తమైన జీవనశైలిని ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. సరైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండకపోవడం, జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం, పోషకాలు ఉండే ఆహారాలను తీసుకోకపోవడం, రాత్రి పూట ఆలస్యంగా భోజనం




చేయడం, ఆలస్యంగా నిద్రించడం, నిద్ర సరిగ్గా పోకపోవడం, ఒత్తిడి, ఆందోళన వంటి అనేక కారణాల వల్ల టైప్ 2 డయాబెటిస్ వస్తోంది. అయితే టైప్ 2 డయాబెటిస్ వచ్చిన తరువాత బాధ పడడం కన్నా రాక ముందే దాన్ని నివారించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రీ డయాబెటిస్ దశలో ఉన్నప్పుడే మన శరీరం మనకు పలు లక్షణాలను సంకేతాలను తెలియజేస్తుంది. టైప్ 2 డయాబెటిస్ రావడానికి ముందే మనకు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గమనించడం ద్వారా ముందుగానే జాగ్రత్త పడితే టైప్ 2 డయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

**లక్షణాలు..**
టైప్ 2 డయాబెటిస్ వచ్చే ముందు బరువు సడెన్‌గా తగ్గుతారు. గాయాలు, పుండ్లు నెమ్మదిగా మానుతాయి. లేదా ఎంత కాలం ఉన్నా అవి అసలు మానవు. తీవ్రమైన నీరసం, అలసట ఉంటాయి. చిన్న పని చేసినా సులభంగా అలసిపోతారు. విపరీతమైన దాహం ఉంటుంది. తరచూ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. రాత్రి పూట మూత్ర విసర్జనకు నిద్రకు ఆటంకం కలుగుతుంది. అలాగే అతిగా ఆకలి ఉంటుంది. చర్మం దురదలు పెట్టి దద్దుర్లు వస్తాయి. మూడ్ మారుతుంది. డిప్రెషన్ బారిన పడతారు. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటాయి. తల తిరిగినట్లు అనిపిస్తుంది. కొందరికి వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఇలా ఆయా లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే డాక్టర్‌ను కలిసి షుగర్ టెస్టులు చేయించుకోవాలి. షుగర్ పెరిగినట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. దీంతో టైప్ 2 డయాబెటిస్ రాకుండా జాగ్రత్త పడవచ్చు.

**పాటించాల్సిన జాగ్రత్తలు**
టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్లు ఇచ్చే మందులను వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ అనేక మార్పులు చేసుకోవాలి. దీంతో వ్యాధి త్వరగా తగ్గే అవకాశాలు ఉంటాయి. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. సాధారణంగా ఏ డయాబెటిస్ ఉన్నవారికి అయినా సరే ఉదయం భోజనం చేయకముందు షుగర్ లెవల్స్ 80 నుంచి 110 మధ్య ఉండాలి. అదే ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసిన తరువాత అయితే షుగర్ లెవల్స్ 110 నుంచి 150 మధ్య ఉండాలి. అంతకు మించితే దాన్ని డయాబెటిస్ అంటారు. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు రోజూ వ్యాయామం చేయాలి. కనీసం 30 నిమిషాల పాటు అయినా సరే తేలికపాటి వాకింగ్ చేస్తుంటే ఉపయోగం ఉంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. అలాగే తాజా పండ్లు, కూరగాయలను అధికంగా తినాలి. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. తెల్లని పదార్థాలను తినడం తగ్గించాలి. రాత్రి పూట త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించాలి. ఇలా ఆయా జాగ్రత్తలను పాటిస్తుంటే షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# కాంగ్రెస్ పార్టీ బీసీల కళ్లలో మట్టి కొట్టింది

**హైదరాబాద్ పెన్ పవర్:**
కాంగ్రెస్ పార్టీ బీసీల కళ్లలో మట్టి కొట్టిందని,రెండేళ్లుగా డ్రామాలు ఆడి మొండిచేయి చూపించిబీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నారని పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విమర్శించారు.హుజురాబాద్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మా వాళ్లందరినీ గెలిపించుకుంటాం.నేనే స్వయంగా ప్రజల దగ్గరికి వెళ్ళి ఓటు అడుగుతా నన్నారు.కమలాపూర్ మండల కేంద్రంలో తన నివాసంలో గ్రామపంచాయితీలకు పోటీ చేసే అభ్యర్థులు, నాయకులతో అయన సమావేశ మయినారు.అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి రకరకాల డ్రామాలాడి మొండి చేయి చూపించారు. ఎన్నికలు వస్తాయని తెలిసినా సరైనా ఏర్పాట్లు లేవు. సర్వర్లు పని చేయడం లేదని కావలసిన సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. కొన్ని జిల్లాల్లో 17% మరికొన్ని జిల్లాల్లో 21% మాత్రమే బీసీలకు రిజర్వేషన్లు దక్కాయి. రెండు సంవత్సరాల నిరీక్షణ తరువాత బీసీల కళ్లలో మట్టికొట్టారు. బీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నారు.



గ్రామాల్లో గతంలో పనిచేసిన సర్పంచులకు ఇప్పటివరకు బిల్లులు ఇవ్వలేదు. అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వచ్చిన డబ్బులు కూడా ఖర్చు చేయకుండా చేశారు. మళ్ళీ పోటీ చేయాలంటే భయపడుతున్నారు. రేపు నామినేషన్ చివరి రోజు.. కానీ చాలా ఊర్లలో బతిలాడి నామినేషన్ వేయించాల్సి వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు గుణపాఠం తెచ్చుకొని స్థానిక సంస్థలను బ్రతికించాలి. హుజురాబాద్ లో 107 గ్రామపంచాయితీలున్నాయి. మొదటి విడతలో కమలాపూర్ మండలంలో ఎన్నికలు జరుతున్నాయి. 25 ఏళ్లుగా ఈ నియోజకవర్గంలో అన్ని ఎన్నికల్లో అన్ని పదవులు మేమే గెలుచుకుంటూ వస్తున్నాం. వార్డు మెంబర్లు, సర్పంచ్, ఎంపీటీసీ గెలవకుండా %మీాూ% గెలవడం అంత సులభం కాదు. గ్రామాలలో నేరుగా సంబంధం వారికే ఉంటుంది. ఇవి అతి కీలకమైన ఎన్నికలు. 25 ఏళ్లుగా ప్రజలతో సంబంధం ఉన్న వానిగా పోటీ చేసేవారికి అండగా ఉండి గెలిపిస్తానని మాట ఇచ్చాను. ప్రజల ఆశీర్వాదంతో ఈసారి కూడా గెలిపించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. రేపు కమలాపూర్ లో నామినేషన్లు చివరి రోజు. నామినేషన్ల విత్ డ్రా పూర్తి అయ్యాక గ్రామాలలో ప్రజలకు అప్పీలు చేసుకుని మా వారిని గెలిపించండి.. మీ ఆశీర్వాదంతో మళ్లీ మీకు సేవ చేసే అవకాశం కల్పించాలని నేనే స్వయంగా కోరతాను. ఇన్నాళ్లు నా గెలుపులో కీలక పాత్ర పోషించిన వారిని గెలిపించుకోవడం నా బాధ్యత. హుజురాబాద్ ప్రజానీకానికి నేను వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను నోట్లో నాలుకలా ఉండి, మీ మధ్యలో ఉండి, మీకు సేవ చేసే అభ్యర్థులను గెలిపించండి. మీరు మెచ్చిన, నచ్చిన అభ్యర్థులను మాత్రమే సాధ్యమైనంత మేరకు ఎంపిక చేస్తామని విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ రెండే. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు లేవు, కేంద్రం నిధులు మాత్రమే వస్తున్నాయి. చౌరస్తాలో బల్బులు వెలగాలన్నా, సిమెంట్ రోడ్లు వేయాలన్నా, మోరీలు కట్టాలన్నా, అంగన్వాడీ బిల్లింగ్ కట్టాలన్నా, గ్రామపంచాయితీ సిబ్బంది జీతాలు రావాలన్నా కేంద్రం నిధులు మాత్రమే దిక్కు. బీజేపీకి ఓటు వేస్తే ఎక్కువ మొత్తంలో నిధులు తీసుకొని వస్తానన్నారు.